This question paper contains **4+2** printed pages]

*Your Roll No*........................

**4525**

**B.A. (Programme)/I** **C**

TELUGU LANGUAGE (B)—Paper I

(Skills of Language Use and Modern Prose Text)

*Time* : 3 *Hours* *Maximum Marks* : 75

(*Write your Roll No. on the top immediately on receipt of this question paper.*)

1. (a) ఏదైనా ఒకదానిని గురించి 150 పదాలతో లఘు ప్రసంగాన్ని రాయండి. 15

(i) అన్నా హజారే ఉద్యమం

(ii) వృద్ధుల సమస్యలు

(iii) ప్రవాస భారతీయుల దేశసేవ

(b) క్రింది వచనాన్ని చదివి ప్రశ్నలకు సమాధానాలు రాయండి. 3×5=15

దుర్వ్యసనాలకు దూరంగా ఉండటం శ్రేయస్కరం. అవి వివేకాన్ని పోగొడుతాయి. ఒకసారి అలవాటైతే విజృంభిస్తునే ఉంటాయి. మనిషి పతనానికి దారితీస్తాయి. కుటుంబానికి, సమాజానికి నష్టాలను కలిగిస్తాయి.

P.T.O.

అశాంతిని కలిగిస్తాయి. జీవితాన్నే పాపపంకిలం చేస్తాయి. సప్తవ్యసనాల్లో ఏదో ఒకటి ప్రతి మనిషిలోనూ అంతర్గతంగా ఉంటుంది. మృతసంజీవని విద్యను కనిపెట్టినవాడు, రాక్షసుల గురువు, మహా నీతివేత్త. విశ్వాసపాత్రుడు, తపస్వి, రాజనీతి నెఱిగనవాడు శుక్రాచార్యుడు. మద్యపానం మత్తులో వివేకాన్ని కోల్పోవటం మోసపోవటం, రహస్యాలు బయటు పెట్టటం అతనికున్న బలహీనతలు. ఈ బణాలే దేవతలకు అనుకూలించాయి.

బృహస్పతికొడుకు కచుడు: రాక్షసులు దేవతలను హతమారుస్తుంటే వారి సంఖ్య తరిగిపోయేది. తిరిగి బ్రతికించుకొనే మార్గం వారికి తెలీదు. రాక్షసులలో మృతి చెందినవారిని మృత సంజీవని విద్యతో శుక్రాచార్యుడు పునరుజ్జీవితులుగా మార్చేవాడు. ఈవిద్యను పొందడమే

ధ్యేయంగా చాంద్రుడు శుక్రాచార్యుని ప్రియ శిష్యుడైనాడు. ఒకసారి రాక్షస విద్యార్థులు క్రోధంలో కచుని సంహరించి బూడిదచేసి దానిని మద్యంలో కలిపి గురువు చేత తాగించారు. సమస్తమూ మరిచిపోయిన ఆచార్యులకు కుమార్తె పిలుపులో మెలకువవచ్చి దివ్యదృష్టితో సంగతి తెలుసుకొని కడుపులోని కచునికి మృతసంజీవని విద్యను బోధించి తనకడుపును చీల్చుకొని వెలుపలికి వచ్చి తిరిగ తనను బ్రతికించుమని ఆదేశించారు. మద్యపానంలోని నష్టాల నెరిగి గురువు లోకానికి సందేశాన్ని ఇవ్వదలిచాడు. గతజన్మలో చేసిన పుణ్యాల వలన కలిగిన జ్ఞానాన్ని ఈ జన్మలో ఒక్కక్షణంలో పోగొడుతుంది కనుక మద్యపానాన్ని నిషేధించండి. కానిచో కడినమైన నా శాపానికి గురవుతారు. అనిగట్టిగా చెప్పాడు

P.T.O.

ఈమాట మద్యపానవ్యసనాంధకారంలో ఉన్న మానవులకు శిరోధార్యం.

1. కచుడు శుక్రాచార్యుని శిష్యుడగుటకు కారణమేమి.
2. చెడు అలవాట్ల వలన కలిగే నష్టాలను చెప్పండి.
3. శుక్రాచార్యుడు మానవులకిచ్చిన సందేశమేమి.
4. శుక్రాచార్యుని గుణగణము లెట్టివి.
5. గురుశిష్యులు వ్ృతులై పునరుజ్జీవితులెట్లయినారు.

(c) క్రింది వాక్యాలలో ఐదింటి దోషాలను సవరించి సరైన రూపాలను రాయండి. 5

1. తల్లిదండ్రి పాదము సమస్కరించుట శుభదాయుకం.
2. భీమ సుయోధనుడు అస్త్రవిద్యలో నైపుణ్యుడు.
3. బాగా ఉత్తీర్ణుడు రాసి గోపి అయ్యాడు పరీక్ష.

4. ఈశ్వరుని చేతిలో చక్రముంటుంది కాబట్టి అతడు చక్రధారి

5. చేయిలతో తంతూ కాలుతో కొడుతూ ఆడే ఆటలు చాలా ఉన్నాయి.

6. పిల్లలు, పెళ్ళి, ఉద్యోగం, చదువు ఇలా ఒకదాని తర్వాత ఒకటి ఉండేదే జీవితం.

7. మధ్యాహ్నం సంచరిస్తారు కాబట్టి దేవతలను నిశాచరులన్నారు.

8. ఆమె భర్తకు కొత్తచీర కొని తెచ్చింది.

(d) ఈ క్రింది పదాలలో మూడింటికి పర్యాయ పదాలను రెండింటికి వ్యతిరేక పదాలను రాయండి. 5

పర్యాయపదాలు: పద్మము, ఆకాశం, యుద్ధం, శివుడు, స్వర్గం, చంద్రుడు

వ్యతిరేకపదాలు: నీతి, చెపుతాను, కీర్తి, ఆరోగ్యం

P.T.O.

2. రెండింటికి సమాధానాలు రాయండి $2 \times 17\frac{1}{2} = 35$

(i) 'న్యాయం' కథానిక నామౌచిత్యం

(ii) 'కొత్తచెప్పులు'-కథానికలో చిన్నపరెడ్డిపాత్ర

(iii) తొలికథానికగా 'దిద్దుబాటు' ప్రాధాన్యం

(iv) 'వలయం' - కథానిక వస్తు సమీక్షణం